Estd. 1938
Journalism first!
Andhra prabha

[www.website.com] P.N. 6 Hyderabad 21-Nov-18

# సీనియర్ సిటిజన్ల కోసం ఉన్ముక్త్ ఫెస్టివల్

**హైదరాబాద్, ఆంధ్రప్రభ :** సీనియర్ సిటిజన్ల లైఫ్‌స్టైల్ సొల్యూషన్స్ అందించేందుకు కేడబ్ల్యూసీ కాన్ఫరెన్సెస్ డిసెంబర్‌లో ఉన్ముక్త్ ఫెస్టివల్ నిర్వహించనున్నారు. దేశంలోనే మొదటిసారిగా నిర్వహిస్తున్న ఉన్ముక్త్ ఫెస్టివల్‌కు హైదరాబాద్ వేదికకానుంది. డిసెంబర్ 15, 16 తేదీల్లో హైటెక్స్‌లో జరిగే ఈ ఉత్సవంలో 8వేల మంది సీనియర్ సిటిజన్లు పాల్గొంటారని ఉన్ముక్త్ ఫెస్టివల్ ఫౌండర్ మోనిమిత సర్కార్ తెలిపారు. హెల్త్ అండ్ వెల్‌నెస్, సీనియర్ హౌసింగ్ హోమ్ హెల్త్‌కేర్, ఫైనాన్స్ అండ్ లీగల్, టెక్నాలజీ అండ్ లైఫ్‌స్టైల్ సెగ్మెంట్‌లలో కార్పొరేట్, ఎన్‌జీవో రంగాల నుంచి ఈ ఉత్సవంలో పాల్గొంటారని మంగళవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆమె చెప్పారు. హెల్ప్‌ఏజీ ఇండియా, హెరిటేజ్ ఫౌండేషన్ ఇండియా ఆమోదిత ఈ ఉత్సవంలో గూగుల్, అపోలో హస్పిటల్స్, నోబుల్ హైజీన్, హార్మొని సెలబ్రేటేజ్, గార్డియన్ క్యాపిటల్ ఇన్వెస్ట్‌మెంట్ అడ్వైజర్స్ సిల్వర్ టాకీస్ భాగస్వామ్యం వహిస్తున్నాయని సర్కార్ తెలిపారు. ఉన్నత ఉద్యోగాల కోసం యువత విదేశాలకు వెళుతున్నందున వారి తల్లిదండ్రుల అలనాపలనా చూసేందుకు భారత్‌లో ఆశ్రమాలకు ప్రాధాన్యత పెరిగిందన్నారు. ఇలాంటి వారికోసం హైదరాబాద్‌లో ఫెస్టివల్ నిర్వహిస్తున్నట్లు సర్కార్ తెలిపారు. అనంతరం భారత్‌లో 2025 నాటికి 173 మిలియన్ల మంది సీనియర్ సిటి జన్లు అవుతారన్న అంశంపై చర్చాగోష్టి నిర్వహించారు. ఈ చర్చాగోష్టికి కోయ్‌కేర్ సీఈవో అసీమ్‌సేన్ గుప్తా మోడరేటర్‌గా వ్యవహరించారు. నోబుల్ హైజీన్ బ్రాండ్ మేనేజర్ భావ్యరాయ్ జెరియా ట్రిక్స్ సర్వీసెస్ కోఆర్డినేటర్ డాక్టర్ రత్నారావు పాల్గొన్నారు.